జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 5, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారిని వారి నివాసంలో పూల బోకె ఇచ్చి మర్యాదప ూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు.

వివరాలు 4లో..







# ఫార్మా డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ విబ్సన్ ఫార్మా వార్షిక డైరీనిసికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు.సికింద్రాబాద్లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో విబ్సన్ ఫార్మా వార్షిక డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ,రోగులకు మేలు చేకూర్చేలా నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన మందుల పంపిణీకి కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విబ్సన్ ఫార్మా సంస్థ జంటనగరాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ విశిష్ట సేవలు అందిస్తోందని,సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్‌లో...

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో డివిజన్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో జలముదుకులు, నీటి నిల్వ సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలు అనేక ఇబ్బందులు

వివరాల4లో..





# రన్నర్ ప్ గా రంగారెడ్డి జిల్లా పథకాలు పొందిన వారికి నగదు బహుమతి

### -రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండ విజయ్ కుమార్

శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి): చందానగర్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా రన్నర్ ప్ గా నిలిచి రెండో స్థానంలో నిలవడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ పథక ల విజేతలకు అభినందనలు తెలిపారు. ఆదివారం చందానగర్ లోని భావ్యం బ్లాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొని పథకాలు సాదించిన పథకాల విజేతలకు సన్మానం తో పాటు నగదు బహుమతి ని అందచేశారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆద్యక్షుడు మర్రి లక్ష్మరెడ్డి, కొండ విజయ్ కుమార్ లు మాట్లాడుతూ మాస్టర్ ఆథ్లెట్ పోటీల్లో గత 3 సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం అభీనందనీయమని పేర్కొన్నారు, హెూప్ ఫౌండేషన్ ద్వారా పథకాల విజేతలకు నగదును అందచేశారు.రంగారెడ్డి జిల్లా నుండి 29 బంగారు , 23 సిల్వర్ , 19 బ్రౌంజ్ పథకాలను సాదించారు. ఈ కార్యక్రమంలో చెలంగాణ మాస్టర్స్

వివరాల2లో..

# డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దుదాం

### -బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్




వివరాల2లో..

## జర్నలిస్టుల సమస్యలపై

# నిరంతరం పోరాటం



వివరాల4లో..

# సర్దార్ పటేల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన భరత్ కుమార్‌కు ఘన సన్మానం





**బోయిన్‌పల్లి, జనవరి 4(ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి రాజక అభివృద్ధి సేవా సంఘం మరియు కాంటోన్మెంట్ రెజ్లింగ్ కోచ్ సాయి బాబా పహేల్వాన్ ఆధ్వర్యంలో, 7వ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్మారక జిల్లా స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌ఉ2025లో పాల్గొని, 74 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకం గెలుచుకున్న సి. భరత్ కుమార్, సి. గణేష్‌లనురాజక భవన్, చిన్నతోక్కట్ట, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ కాంటోన్మెంట్, వార్డుఉ1లో ఘనంగా సన్మానించారు. రాంబాగ్ టెంపుల్ గ్రౌండ్, అట్టాపూర్, రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఈ పోటీల్లోసీనియర్ కేశరి, బాల కేశరి, మహిళా కేశరి టైటిల్ బౌట్స్ నిర్వహించగా, జై భవానీ వ్యాయామశాల, రంగారెడ్డి జిల్లా నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, యువ క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తూ జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని భరత్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కె. రమేష్ అధ్యక్షలుకె. రాజు ప్రధాన కార్యదర్శిసభ్యులు: ఎన్. కిషోర్, కె. సుధాకర్, కె. మహేష్, జి. రమేష్, బాబు, పెంటన్న, ఎ. నర్సింగ్ రావు, ఎం. నర్సింగ్, కె. మధు, గోపి కృష్ణ, కె. మహేష్, యెల్లేష్, అశోక్, కె. సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

# రన్నర్ ప్ గా రంగారెడ్డి జిల్లా పథకాలు పోందిన వారికి నగదు బహుమతి

## - రంగారెడ్డి జిల్లా అధ్యక్షలు కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జనవరి 04 (ప్రజాజ్యోతి):** చందానగర్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా రన్నర్ ప్ గా నిలిచి రెండో స్థానంలో నిలవడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆద్యక్షడు కొండ విజయ్ కుమార్ పథక ల విజేతలకు అభినందనలు తెలిపారు. ఆదివారం చందానగర్ లోని భావ్యం బ్లాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొని పథకాలు సాదించిన పథకాల విజేతలకు సన్మానం తో పాటు నగదు బహుమతి ని అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆద్యక్షడు మర్రి లక్ష్మరెడ్డి, కొండ విజయ్ కుమార్ లు మాట్లాడుతూ మాస్టర్ ఆథ్లెట్ పోటీల్లో గత 3 సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం అభీనందనీయమని పేర్కొన్నారు, హెూప్ ఫౌండేషన్ ద్వారా పథకాల విజేతలకు నగదును అందచేశారు. రంగారెడ్డి జిల్లా నుండి 29 బంగారు , 23 సిల్వర్ , 19 బ్రౌంజ్ పథకాలను సాదించారు. ఈ కార్యక్రమంలో చెలంగాణ మాస్టర్స్



అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, జిల్లా ఆద్యక్షడు నూనె సురేందర్, కార్యదర్శి స్వాతిగౌడ్ , ట్రెజరర్ శివలీల రెడ్డి, లక్ష్మ, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ విబ్సన్ ఫార్మా వార్షిక డైరీనిసికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్‌తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో విబ్సన్ ఫార్మా వార్షిక డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, రోగులకు మేలు చేకూర్చేలా నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన మందుల పంపిణీకి కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విబ్సన్ ఫార్మా సంస్థ జంటనగరాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ విశిష్ట సేవలు అందిస్తోందని, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విబ్సన్ ఫార్మా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నేత సుంకు రామచందర్ మాట్లాడుతూ, లాభాపేక్షతో కాకుండా సేవా భావంతో సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గంగాపుత్ర సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజాజ్యోతి):** బోయిన్ పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై మహిళా సోదరీమణులు వేసిన ముగ్గులను తిలకించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేసి, మహిళా సోదరీమణులకు నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలను చేపట్టిన సంక్రాంతి అంటేనే రంగవల్లులతో తెలుగు రాష్ట్రాలలో పండగ వాతావరణం ఉంటుందని, మహిళలందరూ ఎంతో ఉల్లాసంగా ఇళ్ళ ముందు ముగ్గులను వేస్తారని, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, మారుతి, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, బల్వంత్ రెడ్డి, సదానంద్, శరత్ , మాధవి, గోమతి, భాగ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోలాహలంగా కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది పుట్టినరోజు వేడుకలు



**బోయిన్‌పల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవింద్ కుమార్ ద్వివేది పుట్టినరోజు వేడుకలు ఆదివారం కోలాహలంగా నిర్వహించారు. బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అరవింద్ కుమార్ ద్వివేదికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, ముఖేష్ యాదవ్, వరప్రసాద్, బిల్డర్ మాల్యాద్రి తదితరులు కూడా హాజరై ద్వివేదికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అరవింద్ కుమార్ ద్వివేది ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు.

# డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దుదాం

## - బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్






**కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ లో మేరా యువభారత్ సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో మత్తు పదార్థాల అవగాహన కొరకు యువ చైతన్య యాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, నాయకులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్, దుర్గ ప్రసాద్, జిల్లా గణేష్ కృష్ణం రాజు, స్రవంతి, సయ్యద్, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తాం అన్నారు. గంజాయి మహమ్మారి వలన నిర్వీర్యం అవుతున్న యువత జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అన్నారు. అలాగే యువత సేవ మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవలో ముందుండటానికి ప్రయత్నం చేస్తే చెడు ఆలోచనల నుండి మంచి మార్గంలోకి రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, యూత్ సభ్యులు రామకృష్ణ, సందీప్, సాయి కృష్ణ రెడ్డి, అశోక, బాలు యాదవ్, నాగరాజు, రవి, సురేష్, చాంద్ పాషా, భరత్, శ్యాంసన్, సాయి, పెద్ద ఎత్తున యువత, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జనవరి 4 (ప్రజజ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ నగర రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ (కాలమానిని) ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం తుకారాం గేట్ లోని తన నివాసంలో ఆవిష్కరించి రజక సంఘం సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, రజక వృత్తి దారుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షలు చారగొండ వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి మరియల గోపాల్, ఉపాధ్యక్షులు లొంక సోమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్, సభ్యులు రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కుల పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని చర్చ్ లకు పండుగ కానుకగా అందించే ఆర్థిక సహాయంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని చర్చ్ లకు మంజూరు అయిన చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి చర్చ్ పాస్టర్ లకు అందించారు . ఈ సందర్భంగా పాస్టర్లు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాస్టర్లతో మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షమమే పరమావధిగా పనిచేస్తుందని, దానిలో భాగంగానే క్రిస్మస్ సందర్భంగా పండుగను మరింత ఆనందమయంతో జరుపుకోవడానికి ప్రభుత్వం తరఫున చర్చ్ లకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్న చర్చ్ ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వాన్ని మీరందరూ మంచి మనసుతో ఆదరించాలని చెప్పారు.

## 103 ఏళ్ల వృద్ధురాలును సత్కరించి ఆర్థిక సాయం అందజేత..

### - కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర, జనవరి 4, ప్రజాజ్యోతి** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం ఓల్డ్ విలేజ్ కి చెందిన మాజీ పోలీస్ పటేల్ కీర్తిశేషులు బీకం ప్రసాద్ భార్య అయిన వృద్ధురాలు హాజరీ సుభద్రమ్మ 103 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆమెను పరామర్శించి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం, ఆమె కుమారున్ని పేద పరిస్థితిని చూసి 5 వేల రూపాయల నిత్యావసర వస్తువులు బిజెపి నాయకులతో కలిసి అందజేశారు. ఆమెకు నాలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు మొత్తం 70 కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ నక్క కిషోర్ గౌడ్ మెరుగు శ్రీనివాస్ రెడ్డి కృష్ణాచారి రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చార్మినార్ టీ ప్యాలెస్ ను ఘనంగా ప్రారంభించిన గ్యారాల శ్రీనివాస్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 04 (ప్రజాజ్యోతి)** విజయ వాడ జాతీయ రహదారి ఆనుకొని హయత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చార్మినార్ టీ ప్యాలెస్ ను తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ముందు చలి ఎక్కువగా ఉంటుందని ఈ కాలంలో చాలామంది టీ ఎక్కువసార్లు తాగేందుకు ఇష్టపడతారన్నారు. వారి అభిరుచులకు అనుగుణంగా అందరికీ నచ్చి మెచ్చే రీతిలో టి రుచులను అందించేందుకు హయత్ నగర్ లో ఏర్పాటు చేయడం అభినంద నీయ మన్నారు. కస్టమర్ల మన్ననలు అందుకుంటూ మరింత ఉన్నతంగా ఎదగాలని ఆయ న ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ టీ ప్యాలెస్ నిర్వాహకులు పుట్ట బంతి నాగరాజు, పుట్ట బంతి దామోదర్, సైదులు,కొండా శ్రీనివాస్, హరిచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో నూతన సంవత్సరం వేడుకలు

### -ఎల్‌బీనగర్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం





**బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్ కాలనీలో నూతన సంవత్సరం సందర్భంగా హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌ను నూతన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీకి బస్సు సౌకర్యం, సానిటేషన్ సమస్యలు, స్ట్రీట్ లైట్స్, కొత్త పోల్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల అవసరాన్ని వివరించారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ,కాలనీలో స్ట్రీట్ లైట్స్, సానిటేషన్ పనులు, పోలీస్ పెట్రోలింగ్, అవసరమైన కొత్త పోల్స్ ఏర్పాటు వంటి సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, కాలనీ అధ్యక్షులు లూయిస్, వైస్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ సింహం, సురేష్, బాలకృష్ణ, వేణు, శంకర్, వినయ్, రామేశ్వర్, దేవి, శేఖర్ గుప్తా, భాస్కర్, మహేష్‌తో పాటు కాలనీ మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో బీఆర్ఎస్ నాయకురాలు శేరి మణెమ్మ సేవా కార్యక్రమం

### - సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయి:
### - కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ రెడ్డి.





**కాప్రా, జనవరి 4, ప్రజాజ్యోతి** డా. ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారురాలు శేరి మణెమ్మ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పేదలు, నిరుపేదలు, అవసరమైన వారికి దుప్పట్లు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజల సంక్షమానికి దోహదపడే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనతో పాటు ఎస్సై వెంకన్న, జవర్ నగర్ ఎస్సై మౌనిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరి మణెమ్మ మాట్లాడుతూ, పేదల సంక్షమం, ప్రజల సేవే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సేవలు: తెలంగాణ ఉద్యమ కాలంలో శేరి మణెమ్మ కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాల్లో ముందుండి పోరాటం చేశారు. ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఉద్యమకారులకు అవసరమైన సహకారం అందిస్తూ ఉద్యమానికి అండగా నిలిచారు. రాష్ట్ర సాధన అనంతరం కూడా ప్రజా సేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందుల లక్ష్మనారాయణ, పాకాల రాజన్న, యక్కయ్య, ఎస్.ఏ. రహీం, గడ్డం శ్రీనివాస్, రమేష్, నర్సింహా, వెంకట రావు, శ్రీనివాస్, పడాల ఆనంద్, స్వామి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ శాఖ..

### - ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ నియామకం..

**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాజ్యోతి)** తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని రాష్ట్ర అధ్యక్షడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షడు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో జర్నలిస్టుల సంక్షమం, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున ముందుండి పనిచేయాలని ఆకాంక్షంచారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర అధ్యక్షడికి, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షమ కార్యక్రమాల అమలు, సభ్యుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి జర్నలిస్టులకు అండగా నిలబడతానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామక కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పాల్గొని ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని అభినందించారు.



## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి)** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారిని వారి నివాసంలో పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు.

## మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ప్రగతి నగర్ డివిజన్ (276) పరిధిలో గల ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ, చందు లేఔట్ కాలనీ చెందిన నాయకులు ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, సందీప్, మెరుగు రమేష్, శివరామకృష్ణ, త్రిమూర్తులు, రా

## జాతీయస్థాయి వాలీబాల్ కోచ్ గా పిడి మల్లేష్




**యాచారం, జనవరి 04 (ప్రజాజ్యోతి):** ఎస్జీఎఫ్ అండర్ - 14 జాతీయస్థాయి వాలీబాల్ కోచ్ గా, తెలంగాణా రాష్ట్ర బాలికల వాలీబాల్ జట్టు శిక్షకుడిగా యాచారం జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మల్లేశ్ ఎంపికయ్యారు. ఈ మేరకు మల్లేష్ ను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ తెలంగాణా సెక్రటరీ ఉషారాణి కోచ్ గా నియమించారు. కడప జిల్లా జమ్మల మడుగులో ఈ నెల 5 నుంచి 9 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఎస్జిఎఫ్ అండర్ -14 బాలికల వాలీబాల్ జట్టుకు కోచ్ గా వ్యవహరించనున్నారు. కోచ్ గా ఎంపికైన మల్లేష్ కు హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇదే పాఠశాలకు చెందిన 8 వ తరగతి చదుతున్న క్రిషిక గత ఏడాది డిసెంబర్ లో పెద్దపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి జాతీయ జట్టుకు ఎంపికైనట్లు మల్లేష్ తెలిపారు. ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థినీ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుండటంతో, మల్లేష్ కోచ్ గా వ్యవహరించనుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం

### వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్

**మేడ్చల్/కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి)** మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేశం, గడ్డమీది అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం షాపూర్ నగర్ ఉషోదయ టవర్ లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని వివరించారు. జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై



జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్కడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలోటిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి అమరేందర్ గౌడ్, సహాయ కార్యదర్శి పి. శంకర్, చిన్నబాబు, బాలరాజు, చైతన్య రెడ్డి, రఫియూద్దీన్ ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వేజ్ ఆహ్మద్, లింగారెడ్డి, సంతోష్ రెడ్డి, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో డివిజన్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో జలముదుకులు, నీటి నిల్వ సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ పనులు పూర్తయిన తర్వాత డ్రైనేజ్ సమస్యలు, వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితులు గణనీయంగా తగ్గి, ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అధికారులు మరియు కాంట్రాక్టర్లు నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షమ పథకాలకు ఆకర్షితులై, ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హన్మంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరికలు స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయి ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగి రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ తులసి, అర్చన, భాస్కర్ రెడ్డి,హరికిరణ్,కరణ్ రాజు చారి,చందు, రాహుల్,బాలాజీ,జగదీష్,కొమరయ్య,ఆటో రవి, సలోమీ,మౌలాలి, ంశ్రీనివాస్,కృష్ణ,శంకర్,వినోద్,అశ్విన్,తదితరులు పాల్గొన్నారు



# హలో కామ్రేడ్ కదలి రండి ఖమ్మం

### - ఇంటికో మనిషి ఊరి కో బండి ఖమ్మం రండి
### - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి పిలుపు

**షాబాద్ జనవరి 4 (ప్రజాజ్యోతి)** జనవరి 18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రతి ఇంటికి ఒక మనిషి ప్రతి ఊరికి ఒక బండి మాట్లాడుకుని కార్మిక వర్గం కష్టజీవులు చలో ఖమ్మం కార్యక్రమానికి రావాలని తెలిపారు ఈరోజు షాబాద్ మండల కేంద్రానికి చేరుకుంది జీపు జాత మీటింగ్ సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం అధ్యక్షతన జరిగింది జీపు జాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజం సర్కారులకులదోసి ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు బాంచను దొర నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించి నిర్వహించిందని



అన్నారు ఈ జీపు జాత షాబాద్ మండలం లోని వివిధ గ్రామాలు పెరుగుతూ మొయినాబాద్ మండలానికి చేరుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మన్మరి వార్డు మెంబర్ వెంకటేష్ ఆనందం రుక్కయ్య సహాయ కార్యదర్శి నరసింహులు సహాయ కార్యదర్శి రాములు పాండు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హఫీజ్‌పేట్ డివిజన్ లో బీజేపీ విజయం ఖాయం

## - బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్‌లో, ప్రజయ్ సిటీ సత్యభారతి ఫంక్షన్ హాల్ లో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది,ఈ సమావేశం హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...... భారతీయ జనతా పార్టీ బలం బూత్ స్థాయి కార్యకర్తల నుంచే వస్తుంది.ప్రతి బూత్‌ను సంస్థాగతంగా మరింత పటిష్టం చేస్తూ,ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలి.క్రమశిక్షణ, ఐక్యత, అంకితభావంతో పనిచేస్తే శేరిలింగంపల్లి అసెంబ్లీ,హఫీజ్ పేట్ డివిజన్ లో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..... నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి బూత్ స్థాయి నుంచే బలమైన వ్యవస్థ అవసరం, ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా పనిచేయాలి, కార్యకర్తల శ్రమ, సమిష్టి కృషితో శేరిలింగంపల్లిని అభివృద్ధి, ప్రగతి మార్గంలో ముందుకు తీసుకెళ్లగలం, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ గెలుపు సాధిస్తాం" అని విశ్వాసం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మూలా అనిల్ గౌడ్,జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, బీజేపీ జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ



సీనియర్ నాయకులు కోటేశ్వరరావు,దేవాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, /రవి గౌడ్,ఆళ్ల వర ప్రసాద్ , అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ పృథ్వీకాంత్ గౌడ్,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,ఎన్.విష్ణు , పవన్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో,శివ,డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,రాజు,బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్,అశోక్,సుబ్బారావు ,సుభాష్,ఎమ్.పి.కుమార్,రాజు యాదవ్, రవి ముదిరాజ్,పీ.శ్రీనివాస్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా,ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,ఓబీసీ మోర్చా డివిజన్ కోశాధికారి పవన్ కుమార్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్,బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు,ఉపాధ్యక్షులు వినయ్,మహిళా నాయకురాలు పావని,బీజేపీ నాయకులు రాజకుమార్,రాంరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,దేవేందర్ రాజు,రామ్మోహన్,శేఖర్ ముదిరాజ్, దత్తాత్రేయ,వివిధ మోర్చాల నాయకులు,బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# శుభోదయ కాలనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

## - ప్రమాణ స్వీకార మహెూత్సవంలో నూతన అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీత



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 04(ప్రజాజ్యోతి)** శుభోదయ కాలనీ అన్ని కాలనీలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శుభోదయ కాలనీ నూతన అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీత ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల శుభోదయ కాలనీ( వీకర్ సెక్షన్ )వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందిన క్రమంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం ఆదివారం రోజు పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీతను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్ని వేళల అందజేస్తానని అభయమిచ్చారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా దొమ్మాటి గోపాల్ సునీత, సెక్రటరీ దుబ్బాక సతీష్, కోశాధికారి పున్న శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గడ్డం ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సారా శ్రీనివాస్, ఇట్టగోని నరసింహ, ఉపాధ్యక్షులు మాల్యాద్రి, బట్టిల కుమార్, గడ్డం లక్ష్మమ్మ, గౌరవ సలహాదారులు గుర్రం ఎల్లయ్య, ఎస్ కే దస్తగిరి, అంకతి రమేష్, న్యాయ సలహాదారులు కంగు శ్రీహరి, సంయుక్త కార్యదర్శి గోపగోని దేవ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులు బైకని రేణుక, నల్ల ఝాన్సీ రెడ్డి ల చేత ఎన్నికల అధికారి పగడాల నరసింహ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు దొమ్మాటి గోపాల్ సునీత మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా శుభోదయ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నా ఆధ్వర్యంలోనే శుభోదయ కాలనీ అభివృద్ధి చెందుతుందని నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకొని కాలనీవాసుల ఆదరాభిమానాలు అందుకుంటానన్నారు. కాలనీలోని పెద్దల సలహాలు సూచనలు తీసుకొని శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేసేందుకు పాటుపడతానన్నారు. కాలనీ ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. తాను మాటలు చెప్పనని ఏం చేస్తే శుభోదయ కాలనీకి మేలు జరుగుతుందో ఆ దిశగా అడుగులు వేస్తానన్నారు. తన హయాంలో శుభోదయ కాలనీ రూపురేఖలు మార్చడమే తన లక్ష్యం అన్నారు. ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు కాలనీవాసుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి కాలనీవాసులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, గంగని శ్రీనివాస్, పుట్ట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఆఫీస్ పెట్ లో ఉర్దూ,తెలుగు మీడియాలకు చెందిన కళాశాలలను ఏర్పాటు చేయాలి:

## - ఎండి సాజిద్ అలీ

**శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ని న్యూ హాపీస్పేట్ మినీ ఖైరతాబాద్ నియోజకవర్గం లాగా అత్యధిక జనాభా పరంగా చూస్తే అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివాసముంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ సాజిద్ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మీడి యా మిత్రులతో మాట్లాడుతూ...ఇక్కడ ముస్లిం మైనారిటీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, వేల సంఖ్యలో చదువుకుంటూ పై చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువును ఆపేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయని వారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన భేష్ గా కొనసాగు తోందని మైనారిటీస్ అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అంటేనే మైనారిటీల ప్రజలు అనే నాటి నుండి నేటి వరకు కొనసాగు తూ వస్తున్న ఆచారం నిజంగానే ఉంద న్నారు. అలాగే హిందూ సోదరులు కూడా వేల కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటు న్న వారి పిల్లలు సైతం పదవ తరగతి పాస్ అవగానే సై చదువులకు చదవలేక అక్కడే పులిస్టాప్ పెట్టుకోవాల్సిన పరిస్థి తి చాలా మందిలో కనిపిస్తుందని వీరిద్దరి ని ఉద్దేశించి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం న్యూ ఆఫీస్ పెట్ ప్రాంతంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసినట్లయితే అన్ని వర్గాలకు చెందిన ఉర్దూ,తెలుగు మీడి యంలో చెందిన విద్యార్థులు ఇక్కడ చదువును కొనసాగిస్తారని వారందరి తరపున తాను ఏళ్ల తరబడి ఇదే పార్టీ లో వివిధ పదవులను తీసు కుంటూ ఒకే పార్టీని నమ్మి ఉండీ తనకు కలిసిన అనేక కుటుంబాలకు చెందిన తనవారే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాలను గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల నేర్పాట్లు చేసే విషయమై గతంలో గడి చిన బిఆర్ఎస్ ప్రభుత్వంను సైతం కళా శాలను ఏర్పాటు చేయాలని పలు దఫా లుగా ఆర్జీలను పెట్టుకున్న సందర్భాలను వారు గుర్తు చేశారు. ఏదే మైనాప్పటికీ ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో ఉర్దూ తెలుగు మీడియం సంబంధించిన కళా శాలను వీలైనంత త్వరలో ఏర్పాటు చేయాలని



వారు ప్రభుత్వాన్ని పదే పార్టీ లో ఉంటున్నప్పటికీ పత్రిక ముఖం గా తెలి యజేసు కుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఉన్నత చదువుకు పేద విద్యార్థికి చేయూత

**తలకొండపల్లి జనవరి04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన బండగల్ల మల్లమ్మ అంజయ్య దంపతుల కూతురు బండగల్ల కీర్తి అనే అమ్మాయి ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ హెూస్ట్ జాబ్ ట్రైనింగ్ కొరకు ఆర్థిక సమస్యతో బాధపడుతున్నారు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి విషయం తెలుసుకొని వారికి తక్షణ సహాయంగా రూ. 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ రూ. 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందిఅబశ్రీశ్రీ. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జగన్ మోహన్ రెడ్డి,సింగిరెడ్డి యలమంద రెడ్డి,ఓరుగంటి ప్రతాపరెడ్డి,అంజయ్య,కీర్తి,రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష అనంతరం ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బల్వంత్ రెడ్డి



**బోయిన్ పల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ 41 రోజుల అయ్యప్ప దీక్షను విజయవంతంగా పూర్తి చేసి స్వగ్రామానికి చేరుకున్న అనంతరం, నూతన సంవత్సరంలో తొలిసారిగా ఆయనను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే శక్తి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అయ్యప్ప దీక్ష సమయంలో ప్రజల నుంచి లభించిన ప్రేమాభిమానాలు మరచిపోలేనివని పేర్కొంటూ, నూతన సంవత్సరంలో కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్వాల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష

### - ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన ఉద్యమ కళాకారులు





**బోయిన్ పల్లి, జనవరి 4.(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఆదివారం అల్వాల్ ప్రాంతంలోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో కొనసాగుతున్న తెలంగాణ ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షకు ఉద్యమ కళాకారులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మాను వాడ లక్ష్మనారాయణ మాట్లాడుతూ, కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి ఆదేశాల మేరకు ఉద్యమకారులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు కళాకారుల విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువెళ్లడం కళాకారుల బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

## మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వంగ భూపాల్ రెడ్డి



**శామీర్ పేట్, జనవరి 04, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన వంగ భూపాల్ రెడ్డిని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ తెలిపారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ సారధ్యం లో మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీ ని ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా వంగ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మున్సిపాలిటీ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలు టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మున్సిపాలిటీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని నాయకులు, కార్యకర్తలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకొని పని చేస్తానని అన్నారు.

## ఎయిర్‌పోర్ట్ ఎన్‌ఓసీ విషయంలో ప్రజలకు శుభవార్త : జన్యవుల రామకృష్ణ

### - ఎయిర్‌పోర్ట్ ఎన్‌ఓసీపై మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ మాజీ బోర్డు మెంబర్ జన్యవుల రామకృష్ణ





**బోయిన్ పల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** ఎయిర్‌పోర్ట్ ఎన్‌ఓసీ (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) విషయంలో అతి త్వరలోనే ప్రజలకు భారత ప్రభుత్వం శుభవార్త అందించనుందని కంటోన్మెంట్ మాజీ బోర్డు మెంబర్, బీజేపీ రాష్ట్ర నాయకులు జన్యవుల రామకృష్ణ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 20 నుంచి 30 సంవత్సరాలుగా ఎయిర్‌పోర్ట్ ఎన్‌ఓసీ కోసం అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎయిర్‌పోర్ట్ ఆంక్షల నుంచి విముక్తి కల్పించి ప్రజలు స్వేచ్ఛగా ఇళ్ల నిర్మాణాలు చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని 2015 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు తాను భారత ప్రభుత్వానికి, కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి వ్యక్తిగతంగా తీసుకుని కేంద్ర ఏవియేషన్ మంత్రితో పలుమార్లు చర్చించారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ప్రధాని నరేంద్ర మోదీ నూతన సాంకేతికత ఆధారంగా ఏవియేషన్ రంగంలో కీలక మార్పులు తీసుకురావాలని భావించి, ఎయిర్‌క్రాఫ్ట్ చట్టంలో కొన్ని సడలింపులు, వెసులుబాట్లు కల్పించనున్నట్లు వెల్లడించారు. అతి త్వరలోనే కొత్త జి.ఓ విడుదల కానుందని, దానివల్ల గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తుల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు లభించే అవకాశం ఉందని తెలిపారు. ఎన్‌ఓసీ పేరుతో డబ్బులు ఇవ్వొద్దురాబోయే జి.ఓను ఆసరాగా చేసుకుని కొందరు తాము నాయకులమని, నాయకుల అనుచరులమని, బంధువులమని చెప్పుకుంటూ ఎయిర్‌పోర్ట్ ఎన్‌ఓసీ ఇప్పిస్తామని ప్రజలను బ్లాక్‌మేయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ సతీష్, వార్డు అధ్యక్షులు జైపాల్, రాకేష్, సంతోష్, పవన్ కుమార్, సచిన్, శ్రవణ్, సీనియర్ నాయకులు కిరణ్, శంకర్, ప్రశాంత్ ప్రభు, శ్రీకాంత్, విజయ్, గణేష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా నూతన అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీత



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 04(ప్రజాజ్యోతి)** శుభోదయ కాలనీ అన్ని కాలనీలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శుభోదయ కాలనీ నూతన అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీత ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల శుభోదయ కాలనీ( వీకర్ సెక్షన్ ) వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందిన క్రమంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం రోజు పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ సునీతను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళల అందజేస్తానని అభయమిచ్చారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా దొమ్మాటి గోపాల్ సునీత, సెక్రటరీ దుబ్బాక సతీష్, కోశాధికారి పున్న శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గడ్డం ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సారా శ్రీనివాస్, ఇట్టగోని నరసింహ, ఉపాధ్యక్షులు మాల్యాద్రి, బట్టిల కుమార్, గడ్డం లక్ష్మమ్మ, గౌరవ సలహాదారులు గుర్రం ఎల్లయ్య, ఎస్ కే దస్తగిరి, అంకతి రమేష్, న్యాయ సలహాదారులు కంగు శ్రీహరి, సంయుక్త కార్యదర్శి గోపగోని దేవ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులు బైకని రేణుక, నల్ల ఝాన్సీ రెడ్డి ల చేత ఎన్నికల అధికారి పగడాల నరసింహ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు దొమ్మాటి గోపాల్ సునీత మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా శుభోదయ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నా ఆధ్వర్యంలోనే శుభోదయ కాలనీ అభివృద్ధి చెందుతుందని నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకొని కాలనీవాసుల ఆదరాభిమానాలు అందుకుంటానన్నారు. కాలనీలోని పెద్దల సలహాలు సూచనలు తీసుకొని శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేసేందుకు పాటుపడతానన్నారు. కాలనీ ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. తాను మాటలు చెప్పనని ఏం చేస్తే శుభోదయ కాలనీకి మేలు జరుగుతుందో ఆ దిశగా అడుగులు వేస్తానన్నారు. తన హయాంలో శుభోదయ కాలనీ రూపురేఖలు మార్చడమే తన లక్ష్యం అన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు కాలనీవాసుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి కాలనీవాసులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, గంగని శ్రీనివాస్, పుట్ట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యానగర్ కాలనీ సీసీ రోడ్డు పనులపై కార్పొరేటర్‌కు వినతి



**బోయిన్ పల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** జీహెచ్ఎంసీ మాచ బొల్లారం డివిజన్‌ఉ133 పరిధిలోని ఆదివారం భాగ్యానగర్ కాలనీ నివాసితుల సంక్షమ సంఘం సభ్యులు, కాలనీలో మిగిలి ఉన్న చివరి సీసీ రోడ్డు పనులపై కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇతర అన్ని రోడ్డు పనులు ఇప్పటికే పూర్తి చేసినందుకు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మిగిలిన ఒకే ఒక్క సీసీ రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు. కాలనీ వాసుల సమస్యలను శ్రద్ధగా విన్న కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ మాట్లాడుతూ, సంబంధిత సీసీ రోడ్డు పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని, త్వరలోనే పనులు ప్రారంభించేలా తనవంతు పూర్తి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో సాయి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్, శివ, రవి, విజయ్ కుమార్ తదితర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సంక్రాంతి పండుగ సంబారాల్లో భాగంగా ఈ రోజు గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తుగా తెలుగు రాష్ట్ర ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లేలా ఆనందంగా గడపాలని కోరారు. ప్రజలంత సంతోషంగా ఈ పండుగ జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఇంటా సుఖశాంతులు,సౌభ్రాతృత్వం,సౌభాగ్యం వెల్లివిరియాలని కోరారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్,రవ ణారెడ్డి,యి హాద శంకర్,ప్రతీక్,రవీందర్ రెడ్డి,వీక్కీ,ప్రదీప్,వి జయలక్ష్మి,భాన్కర్,మోహన్,కృష్ణరెడ్డి మరియు పెద్దఎత్తున మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

# మాణిక్యమ్మగూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### -గ్రామ ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తా
### -సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన
### - మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ జనంపల్లి పద్మ కృష్ణ

**మహేశ్వరం జనవరి 04, (ప్రజా జ్యోతి)** మాణిక్యమ్మ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ జనంపల్లి పద్మ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు పేరుపేరునా ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అండగా ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తామని సర్పంచ్ పద్మకృష్ణ అన్నారు. గ్రామ సమస్యలను ఎన్నికల ముందు ప్రజలు చెప్పడం జరిగిందని అందులో భాగంగా ముందుగా వాటర్ సమస్య పరిష్కారం కోసం రెండు బోర్లు వేయడం జరిగిందని మరో మూడు బోర్లు కూడా వేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం అండగా ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం చేస్తామని సర్పంచ్ అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజ్,వాటర్, స్ట్రీట్ లైట్లు మౌలిక వసతులలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు. మాణిక్యమ్మ గూడ గ్రామ



పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు మాపై నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మహావీర్ హరిణ పార్క్ నందు ఉదయం మహావీర్ హరిణ వనస్థలి వాకర్స్ అసోసియేషన్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి, వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు జక్కిడి రఘువీర్ రెడ్డి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా చేయించిన క్యాలెండర్స్ వారికి అందించడం జరిగింది. అలాగే వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధికై జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ 25,000 వేలు అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ పెద్దలు, మన్సూరాబాద్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్ గారు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, చుట్టుపక్కన కాలనీల నుండి వచ్చిన వాకర్స్, యువత, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ ను అమల్లోకి తేవాలి

### - సనత్ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**సనత్ నగర్, జనవరి 4(ప్రజాజ్యోతి) :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజ్ కులస్తులను బీసీ డి నుండి ꞉ఏ꞉ క్యాటగిరీలోకి తెస్తామంటూ గత సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో పార్టీ పెద్దలు చేసిన డిక్లరేషను వెంటనే అమల్లోకి తీసుకరావాలని ముదిరాజ్ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముదిరాజ్ కులస్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సనత్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విఠల్ మురళీ ఆధ్వర్యంలో సనత్నగర్ బస్టాండ్ నుండి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు అంబటి చెన్నయ్య ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ లకి ఇచ్చిన హామీ మేరకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి తమను బీసీ డీ నుండి ఏ క్యాటగిరీలోకి మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఊహించని పరిస్థితుల నేపథ్యంలో సీఎం వైఎస్ఆర్ దుర్మరణం చెందడం, తమకు అనుకూలంగా చేసిన క్యాటగిరీ మార్పును బీసీఏ కులస్తులు కోర్టులో సవాల్ చేయడం.. వంటి పరిణామాల నేపథ్యంలో న్యాయపరమైన తమ డిమాండ్ ఎక్కడికక్కడే నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో



ప్రకటించినట్టుగా ముదిరాజ్ కులస్తులను బీసి– ఏ క్యాటగిరీలోకి తీసుకువచ్చే ప్రక్రియను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సనత్ నగర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు నాగారజ్ ముదిరాజ్. ఫలహార బండి మధు ముదిరాజ్, శివ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, సాయి ప్రకాష్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, జె.రాజు ముదిరాజ్లతో పాటు సలహాదారు గోనెల కుమారస్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, పద్మారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనుదీప్ ముదిరాజ్ సన్నీ






**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 4. (ప్రజా జ్యోతి):** మెట్టుగూడ డివిజన్ఉ144కి చెందిన యువ నాయకుడు అనుదీప్ ముదిరాజ్ (సన్నీ) శనివారం తెలంగాణ భవన్లో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు, పద్మారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనుదీప్ ముదిరాజ్ (సన్నీ) కేటీఆర్కు, పద్మారావు గౌడ్ కు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సంక్షమం కోసం కేటీఆర్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షస్తూ, పార్టీని క్షత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి తాను కృషి చేస్తానని అనుదీప్ ముదిరాజ్ తెలిపారు.

# మాదాయిపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### - మాదాయిపల్లి గ్రామ సర్పంచ్ గుల్ల సూధకర్



**తలకొండపల్లి జనవరి04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా అండగా ఉంటామని గ్రామ సర్పంచ్ గుల్ల సుధాకర్ అన్నారు. మండలంలోని మాదాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుల్ల సూధకర్ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా గ్రామంలో ఎల్ఈడి లైట్లు ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజనేయులు,పర్వతాలు,చిన్న రాములు,శేఖర్,మానవులు,వెంకటేష్,ప్రవీణ్,సందీప్,మధు తదితరులు ఉన్నారు.

# మహిళపై బలవంతంగా లైంగిక దాడి

**యాచారం, జనవరి 04 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలో ఓ పౌల్ట్రీ ఫామ్ వద్ద ఓ వ్యక్తి ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆదివారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు తమ్మలోనిగూడ పౌల్ట్రీ ఫామ్లో పంతం సాయికిరణ్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సాయి కిరణ్ పౌల్ట్రీ ఫార్మ్ కు చేరుకొని అదే పౌల్ట్రీ ఫామ్ లో కూలీగా పనిచేసే ఓ మహిళపై బలవంతంగా లైంగిక దాడులకు పాల్పడ్డాడు. లైంగిక దాడులకు గురైన బాధిత మహిళా పిఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ట్రస్ట్ కృషి



**తలకొండపల్లి జనవరి04 (ప్రజాజ్యోతి):** సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ఐక్యత ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని బల్సులపల్లి తాండ గ్రామంలో సేవాలాల్ మహారాజ్, హనుమాన్ దేవాలయం, తుల్జా భవాని లింగబసవేశ్వర స్వామి గడప ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారుఅబశ్రీశ్రీ. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. సేవాలాల్ మహారాజ్, హనుమాన్, లింగబసవేశ్వర స్వామి, తుల్జాభవాని మాత ఆలయాలను పరిశీలించి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఐక్యత ట్రస్టు ద్వారా రూ. 8లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. అంతకుముందు ఆయనకు గ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలమే కాకుండా మన భారతదేశ ఆధ్యాత్మిక సంపదని మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలనీ దేవాలయాలు కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్తు తరాలకు అందించే ప్రయత్నాలు ఐక్యత ట్రస్ట్ తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమదైన శైలిలో సహాయ సహకారాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్థులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బల్సులపల్లి గ్రామ సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ ,వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెసరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్, రాజేష్ నాయక్ లతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎంసీ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా భూపాల్ రెడ్డి నియామకం

**- సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా జయాల పాండు**

**- పూర్తి స్థాయి కమిటీని నియమిస్తూ ప్రకటించిన మేడ్చల్ డీసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**



**శామీర్ పేట్, జనవరి 04, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా ఉద్దెమర్రికి చెందిన మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ ను నియమిస్తూ ఇది వరకే ప్రకటించారు. కాగా ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని పూర్తి స్థాయిలో నియమిస్తు అధికారికంగా ప్రకటించారు. కాగా కొత్తగా నియామకమైన కాంగ్రెస్ కమిటీ నాయకులను వజ్రేష్ యాదవ్ అభినందిస్తు ఘనంగా సన్మానించారు. ఈ నూతన కమిటీ వివరాలీలా ఉన్నాయి. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ నూతన ఉపాధ్యక్షులుగా పూరెల్లి నర్సారెడ్డి, గుర్రం బస్వారెడ్డి, నర్సింగ్, మర్యాల వీరేశంగుప్తా, వీరారెడ్డి, మహ్మద్ జాఫర్, ప్రధాన కార్యదర్శిగా మూడుచింతలపల్లికి చెందిన వంగ భూపాల్ రెడ్డి, బండి జగన్నాథం, కమ్మరి బాలక్రిష్ణ, కామిడి శశిధర్ రెడ్డి, కార్యదర్శులుగా సుంకు బుచ్చిరెడ్డి, కీసరి నర్సింలు, తుంకి వెంకటేశ్, ముద్రం పాపిరెడ్డి, స్పోర్ట్స్ పర్సన్గా రవీందర్, ట్రెజరర్ గా బుద్ధి సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షునిగా వంగ దామోదర్ రెడ్డి, సోషల్ మీడియా (పీఆర్ఓ)గా జయాల పాండు, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులుగా గుండ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా దాసరి నాగేశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షునిగా కేతావత్ శ్రీకాంత్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహ్మద్ యూసుఫ్, సేవాదళ్ అధ్యక్షునిగా బానుచందర్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ నియమిస్తు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైఎస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్‌రావు, నర్సింహ్మా, గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నల్ల శిల్పా యాదగిరి, వంగ వెంకటరమణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల ధరించి శబరిమలకు బయలుదేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి జనవరి 4. (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో చంద్రమౌళి (వేలు) గురుస్వామి చేతుల మీదుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ అయ్యప్ప స్వామి మాల ధరించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఇరుముడి పూజ నిర్వహించారు. పూజ అనంతరం తలపై ఇరుముడి ధరించి అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల కు వెళ్లేందుకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ 45 రోజుల క్రితమే అయ్యప్ప స్వామి మాల ధరించగా, అప్పటి నుంచి ప్రతిరోజూ వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయి కిరణ్ యాదవ్‌తో పాటు మాల ధారణ చేసిన ఇతర అయ్యప్ప స్వాములు కూడా



ఇరుముడి పూజ అనంతరం శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ పూజా కార్యక్రమాల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు పలువురు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్ తదితరులు హాజరయ్యారు.

## వేదాద్రి బ్రహ్మోత్సవాలకు కాసు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం అందజేత



**తలకొండపల్లి జనవరి04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఇ నెల 9,10,11తేదిలలో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డికి వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి గ్రామస్థులతో కలిసి ఆదివారం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటీసి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ ఎం.ఏ. అజీజ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో మాడుగుల రవి గంట స్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమం వద్ద ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద బ్లడ్ బ్యాంక్ వారి రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి



**మహేశ్వరం, జనవరి 04, (ప్రజా జ్యోతి)** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డికి మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డిఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా అందులో బిజెపి కి మంచి పలితాలు వచ్చే విధంగా ప్రతి బిజెపి కార్యకర్త, నాయకులు కలసికట్టుగా కృషి చేయాలని అన్నారు. రోజు కు తెలంగాణ లో బిజెపి పవనాలు వీస్తున్నాయని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారిని కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం పోరాటం

## ఈ నెల 11న అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం: తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** ఈ నెల 11వ తేదీన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సుమారు 10 వేల మందితో భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ సర్కిల్ మీదుగా ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని వివరించారు. భారీ ర్యాలీని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై 11వ తేదీ సమావేశంలో విస్తృతంగా చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావంతులు, కాలనీలుఉబస్తీల కమిటీలు, వ్యాపారఉవాణిజ్య సంఘాల ప్రతినిధులను ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను చూస్తూ సహించబోమని తలసాని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో 150 డివిజన్లు ఉన్న జీహెచ్‌ఎంసీని, ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను విలీనం చేసి 300 డివిజన్లకు పెంచారని, మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. హైదరాబాద్ఉసికింద్రాబాద్ అంటేనే జంట నగరాలు అని దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్రను విస్మరించడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉండి కూడా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ పేరుతో ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ సాధించే వరకు అహింసా మార్గంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, కలిసొచ్చే రాజకీయ పార్టీలు, కాలనీలు, బస్తీల కమిటీలు, కార్మిక, వ్యాపార, వాణిజ్య సంఘాలను కలుపుకుపోతామని వెల్లడించారు. ఈ సమావేశంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, మోండా డివిజన్ నాయకుడు తలసాని స్కైలాబ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 204 వ వారం జ్ఞానమాల..



## - అంబేద్కర్ ఆశయ సాధనలో మేము సైతం..

**కీసర, జనవరి 4 (ప్రజాజ్యోతి)** కీసర అంబెడ్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్ ల ఆధ్వర్యంలో 204వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధనలో సంఘానికి కీలకంగా పనిచేసిన కీ. శే. మొరుగు నవీన్ కుమార్ మొదటి వర్ధంతిని నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. నివాళిలో భాగంగా అంబెద్కర్ సంఘం సభ్యులు, యువత నవీన్ తో ఉన్న అనుబంధంను పంచుకున్నారు. కార్యక్రమంలో కీ . శే. మొరుగు నవీన్ సోదరుడు మొరుగు తిరుమల్ కుమార్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు సుమన్ బన్నీ, గంగి ఆంజనేయులు, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగరావు, ముఖ్య సలహదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, రాగుల రమేష్ ముదిరాజ్, మంగళపురి వెంకటేష్, బీఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ కీసర అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మాజీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, 108 వైద్యులు చిత్రం రవి, అంబేద్కర్ సంఘం సభ్యులు పండుగ రాజలింగం ముదిరాజ్, ఎర్రోల సాయిలు, నర్సింగ్ టోనీ, తుడుం భరత్ కుమార్, మొరుగు వెంకటేష్, జాలిగం బాబు పలువురు పాల్గొన్నారు.

# సపాయి కార్మికులకు ప్రతి నెల గౌరవ వేతనం 15వేల రూపాయలు చెల్లించాలి.

## - బిజెపి పార్టి నాయకులు వడ్ల వెంకటేశం చారి.

**ధారూర్ (ప్రజా జ్యోతి)**
మండలంలో గ్రామ పంచాయతీలలో సపాయి కార్మికులకు ప్రస్తుతం ప్రతి నెల ఇస్తున్న 8500 రూపాయలు సరిపోవడం లేదని సపాయి కార్మికులకు ప్రతి నెల 15000 రూపాయలు చెల్లిం చాలని మోమిన్ కలాన్ బిజెపి పార్టి నాయకులు వడ్ల వెంకటేశం చారి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 15వేల రూపాయలు ఇవ్వాలని బిజెపి పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నామని గ్రామాలలో కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు పని చేసి శుభ్రంగా గ్రామాలను ఉంచుతునారని అన్నారు. పనికి తగ్గ వేతనాలు కార్మికులకు అందించాలని అయన కోరారు. ప్రతి రోజు గ్రామాలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సపాయి కార్మికులకు ప్రతి సంవత్సరం మూడు జతల యుని పాం. బూట్లు. చేతులకు బ్లౌజులు అందించాలని అయన అన్నారు. ఇల్లు ఇల్లు తిరిగి తడి చెత్త పొడి చెత్త సేకరిస్తునారని గ్రామాలలో ప్రధాన రహదారులను కూడా శుభ్రం చేస్తునారని కార్మికులకు ప్రభుత్వం వేతనాలను వెంటనే పెంచి 15 వేలు చేలించాలని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం చోరువ తీసుకోని గ్రామ పంచాయతిలలో సపాయి కార్మికుల కష్టాలను పరిగణలోకి తీసుకోని వేతనాలను వెంటనే పెంచి 15 వేల రూపాయలు ప్రతి నెల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరం ఉన్న గ్రామాలలో నూతనంగా సపాయి కార్మికులను నియమించుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి)** మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా శంభీపూర్ లోని వారి నివాసంలో పూల బోకె ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్‌ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు

### - మోండా మార్కెట్‌లో ఘనంగా వీడ్కోలు



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి జనవరి 4. (ప్రజా జ్యోతి):** శబరిమల యాత్రకు తరలిన శాసనసభ్యులు, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ కుమారులు, ఇతర కుటుంబ సభ్యులకు ఆదివారం సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లోని వారి నివాసంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఇరుముడులు ధరించిన అనంతరం, పద్మారావు గౌడ్ కుమారులు, యువ నాయకులు రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో మోండా మార్కెట్ టకార బస్తీలోని పద్మారావు గౌడ్ నివాసం నుంచి శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సులో బయలుదేరారు. యాత్రకు ముందుగా పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మజీద్ కు ఎక్కడ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి హాజర్ ఆలికి సన్మానం చేసిన టేకులపల్లి మజీద్ కమిటీ సభ్యులు

**మోమిన్ పెట్ (ప్రజా జ్యోతి)**
టేకులపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అజ్గర్ అలీ అలియాస్ చోటే మియా తనకున్న పొలం నుండి ఎకరా పొలంను తన స్వగ్రామం టేకులపల్లి లోని 255 సర్వే నెంబర్లు గల ఇతర పొలంను మజీద్ కు రిజిస్ట్రేషన్ చేసి బహుమతిగా కమిటీ సభ్యులకు మంగళవారం నాడు రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పజెప్పారు. సుమారు ఎకరం విలువ 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. ఈ సందర్భంగా అజ్గర్ ఆలీని మజీద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అల్లా దయతో బాగానే ఉన్నానని అల్లా ఎప్పుడు అందరిని చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నానని అజ్గార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలోమజీద్ కమిటీ సభ్యులు. ఉప సర్పంచ్ అస్లాం. మాజీ ఉప సర్పంచ్ల ఖదీర్. పాషా. రాస్ లు ముస్లిం సోదరులు ఫకృద్దీన్. మోహిజ్. యూసఫ్. షఫీ. గౌస్. తదితరులు పాల్గొన్నారు